## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 76 శనివారం, జూన్ 15, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల :2




## ఆరేళ్ల బాలికపై హత్యాచారం

సుల్తానాబాద్: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివారులోని ఓ రైస్‌మిల్లు ఆవరణ లో తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికపై అత్యాచారం, హ త్య జరిగింది. ఓ కార్మికుడు కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి గొంతు నులిమి హత్య చేసిన పైశాచిక సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, దహెగాం మండల కేంద్రానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం ఉపాధి కోసం వలస వచ్చి రైస్‌మిల్లులో కూలీ పనులు చేసుకుంటోంది. గురువారం రాత్రి ఆరు బయట తల్లి ఒడిలో నిద్రిస్తున్న బాలికను అక్కడి రైస్‌మిల్లులో డైవర్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వినోద్ మజిహ (28) అపహరించి అత్యాచారం చేసి గొంతు నులిమి హత్య చేశాడు. ని ద్రలేచిన బాలిక తల్లి తన బిడ్డ లేదని తోటి కార్మికులతో లబోదిబోమనడంతో తోటి కార్మికులు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. బాలిక మృతి చెంది ఉండటంతో పోలీసులకు సమాచారాన్ని అందించారు.

# శరవేగంగా క్యాంపు ఆఫీసు



హైదరాబాద్ :మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో (ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో) అధునాతన వసతుల తో సిఎం క్యాంప్ ఆఫీసు సిద్ధమవుతోంది. మూడు, నాలుగు నెలల్లో ఈ నిర్మాణం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఆరు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సిఎం అత్యవసర సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. జీ ప్లస్ 1గా ఈ భవనం నిర్మాణం జరుగుతోంది. ఇందులో సమావేశం హాల్, నాలుగు సూట్లు, వంటగది ఉంటుంది. తక్కువ నిర్మాణ వ్య యంతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు దగ్గరుండి దీనిని పర్యవేక్షిస్తూ ఈ క్యాంప్ ఆఫీసును నిర్మిస్తున్నారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జూబ్లీహిల్స్‌లో ని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారిక, అనధికారిక సమావేశాలు అక్కడే నిర్వహిస్తున్నారు. సచివాలయంలో అధికారులతో రేవంత్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు కొద్ది రోజులుగా బంజారాహిల్స్ లోని రోడ్డు నంబర్ 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం సమావేశాలను జరుపుతున్నారు. ఇటీవల రుణమాఫీ పథకంపై అధికారులు, మంత్రులతో సిఎం సమీక్ష చేశారు. సిఎం నివాసానికి ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి కేవలం 2 కి.మీ.ల దూరంలోనే ఉన్నందున, కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన అవసరం ఉండదని దీనిని క్యాంపు కార్యాలయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఇనిస్టిట్యూట్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది, ఇతర ప్రాంతాల నుంచి నేరుగా అక్కడ దిగాలనుకున్నా అది ఉపయోగపడు తుందని సిఎం భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. గతంలో పనిచేసిన సిఎంలు ఈ ఇనిస్టిట్యూట్‌లో అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించారని, కోవిడ్ –19 మహమ్మారి సమయంలో, కొత్త సచివాలయం నిర్మాణంలో ఉన్నప్పుడు ఈ భవన సముదాయం కీలక సమావేశాలకు ఉపయోగపడిందని అధికారులు తెలిపారు. ఈ భవనం పూర్తయితే ఎంసిహెచ్‌ఆర్డీలో సిఎం క్యాంప్ కార్యాలయం కొనసాగనుంది.



## ధరణి పోర్టల్‌లో సమస్యలకు త్వరలోనే పరిష్కారం : మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలతో సతమవుతూ సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఈ పోర్టల్‌తో ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, గృహ (హౌసింగ్), సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత తాను స్వయంగా ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని ఆయన వెల్లడించారు. శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్ కుమార్, మధుసూదన్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు.

# ఏపీలో మంత్రులకు శాఖల కేటాయింపు

### పవన్‌కల్యాణ్‌కు కీలకశాఖల అప్పగింత



పవన్ కల్యాణ్ – పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధితోపాటు.. గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పవన్‌కు కేటాయించారు చంద్రబాబు. నారా లోకేష్‌కు.. గతంలో చేపట్టిన ఐటీ మంత్రిత్వశాఖతో పాటు రియల్‌టైం గవర్నెన్స్, మానవ వనరుల అభివృద్ధి పోర్ట్ ఫోలియోలు అప్పగించారు. హెూంశాఖ విషయంలో ముందు నుంచి ప్రచారం జరుగుతున్నట్టే అనిత చేతికి వెళ్లింది. అయితే.. శాంతి భద్రతలు మాత్రం సీఎం చంద్రబాబు దగ్గరే ఉంచుకున్నారు. హెూం శాఖ తో పాటు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖలు అనితకు ఇచ్చారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికల్లో పార్టీని నడిపించిన సీనియర్ పొలిటీషియన్ అచ్చెన్నాయుడికీ కీలకమైన శాఖలు దక్కాయి. వ్యవసాయంతో పాటు సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధకం, డెయిరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్ పోర్టు ఫోలియోలు ఇచ్చారు. తొలిసారి మంత్రి అయిన పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక శాఖ అప్పగించారు. అసెంబ్లీ వ్యవహారాలు కూడా ఈయన చేతికే వచ్చాయి. వీటితో పాటు ప్లానింగ్, కమర్షియల్ ట్యాక్సెస్ పోర్ట్‌ఫోలి యోలను కేశవ్‌కు ఇచ్చారు. కొల్లు రవీంద్రకు ఎక్సైజ్ శాఖ, గనుల పోర్ట్‌ఫోలియో దక్కింది. ఇంధన వనరుల శాఖను గొట్టిపాటి రవికి ఇచ్చారు. పొంగూరు నారాయణకు పట్టణ పరిపాలన, అర్బన్ డెవలప్ మెంట్‌ను అప్పగించారు చంద్రబాబు నాయుడు. నిమ్మల రామానాయుడుకు జలవనరుల అభివృద్ధి శాఖను కేటాయించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్తున్న నేపథ్యంలో ఆ బాధ్యతలు నిమ్మలకు అప్పగించినట్టయింది.

## నా వయసు చిన్నదే.. మళ్లీ అధికారంలోకి వస్తాం: ఎంపీలతో వైఎస్ జగన్



గుంటూరు : వైఎస్సార్‌సీపీ పరిపాలనను, ఇప్పుడు చంద్రబాబు పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉంటారు. కచ్చితంగా మనం తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతామనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయని అన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈలోగా ధైర్యాన్ని కోల్పోకూడదని, విలువలు, విశ్వసనీయతతో ముందడుగులు వేయాలని పార్టీ ఎంపీలకు ఆయన ధైర్యం చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలతో వైఎస్ జగన్.. “గడచిన ఐదేళ్లలో ఎప్పుడూ చేయలేని విధంగా మంచి పరిపాలన అందించాం. మేనిఫెస్టోలో 99శాతం హామీలు అమలు చేశాం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ ఇలా ఎవ్వరూ చేయలేదు. చాలా చిత్తశుద్ధితో పనిచేసి, మేనిఫెస్టోను అమలు చేశాం. ఏ నెలలో ఏం ఇవ్వబోతున్నామో క్యాలెండర్ ప్రకటించి మరీ అమలు చేశాం. ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థలను దారుణంగా దెబ్బతీసిన కోవిడ్ లాంటి సంక్షోభాలు ఉన్నప్పటికీ, ఆ సవాళ్లను అధిగమించి ప్రజలకు మంచి చేశాం. .. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ఎప్పుడూ చూడని సంస్కరణలు తీసుకొచ్చాం. ప్రజల ఇంటివద్దకే పరిపాలనను తీసుకెళ్లాం. అవినీతికి చోటులేకుండా, వివక్ష చూపకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేశాం. ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందించాం. విద్యారంగంలో మనం తీసుకొచ్చిన సంస్కరణలతో పేదరిక నిర్మూనలదిశగా అడుగులు వేశాం. .. భవిష్యత్తు తరాలను ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు ఇంగ్లిషు మీడియం, టోఫెల్, ఆరో తరగతి నుంచి డిజిటల్ టీవీలు, ఎనిమిదో తరగతి నుంచి ట్యాబులు అందించాం. ఐబీ సిలబస్‌ని కూడా తీసుకు వచ్చాం. ప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను విద్యార్థులకు అందించాం. నాణ్యమైన విద్యాను శాశ్వతంగా అందించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించేదిశగా ఐదేళ్లలో అడుగులు వేశాం. .. సోషల్ ఇంజినీరింగ్‌లో భాగంగా ఎప్పుడూ చూడవిధంగా వివిధ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశాలు కల్పించాం. ఇన్ని గణనీయమైన మార్పులు తీసుకువచ్చినప్పటికీ ఎన్నికల ఫలితాలు ఇలా వచ్చాయంటే చాలా ఆశ్చర్యమేస్తోంది. శకుని పాచికలు మాదిరిగా ఈ ఎన్నికలు ఫలితాలు వచ్చాయనిపిస్తోంది. ఏం జరిగిందో దేవుడికే తెలియాలి” అని అన్నారాయన.



## ఏపీ టీడీపీ కొత్త అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు?

విజయవాడ: ఏపీ టీడీపీ కొత్త అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అచ్చెన్నాయుడు స్థానంలో పల్లా శ్రీనివాస్?ను నియమించే అవకాశాలున్నాయి. బీసీ యాదవ వర్గానికి చెందిన పల్లా శ్రీనివాస్ వైపు సీఎం చంద్రబాబు మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే పల్లా శ్రీనివాస్‌ను టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రకటించనున్నారని సమాచారం. కాగా, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న అచ్చెన్నాయుడు.. కొత్త ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అచ్చెన్నాయుడు స్థానంలో మరో సీనియర్ నేతకు ఏపీ పగ్గాలు అప్పగించేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. గాజువాక నుంచి గెలిచిన టీడీపీ సీనియర్ నేత పల్లా శ్రీనివాస్‌రావు పేరును త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# చే స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

## నేటి విద్యార్థి యువత చేగువేరా నీ ఆదర్శంగా తీసుకోవాలి

## ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి




జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 14:సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాటాన్ని నేటి విద్యార్థి,యువత ఆదర్శంగా తీసుకొని చే స్ఫూర్తితో నేడు దేశంలో విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి విద్యార్థి,యువతకు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా 96వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చేగువేరా చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు.అనంతరం మణికంఠ రెడ్డి మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రో తో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని, బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారనికొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని, చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పడ్డాయని, చే చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయపెట్టాడని, అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు చేగువేరాని, ఆ ఉద్యమ కారుని పోరాట స్ఫూర్తితో విద్య వ్యతిరేక విధానాలపై,నూతన జాతీయ విద్య విధానం రద్దు కై, విద్య ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా దేశంలో ఉన్న అసమానతలపై, అకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి,వినయ్, శ్రవణ్,సాయి తదితరులు పాల్గొన్నారు



## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బి.ఆర్.ఎస్. నాయకులపై హుజురాబాద్ ఏసిపికి కాంగ్రెస్ ఫిర్యాదు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 14:గత 10 రోజులుగా కొందరు BRS పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గౌరవ మంత్రివర్యులు శ్రీ పోన్నం ప్రభాకర్ మీద మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ గారి గురించి 'సోషల్ మీడియా 'వేదిక గా అసత్యపు ప్రచారాలు చేస్తు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరుతూ హుజూరాబాద్ ఏసిపి శ్రీనివాస్ గారికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి ,కొలిపాక శంకర్ నేరేళ్ళ మహేందర్ గౌడ్ ,సందమల్ల బాబు ,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జి చల్లూరి రాహుల్, మహిళా నాయకురాల్లు లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, పుల్ల రాధ ,యండి కరీమా, లక్ష్మీ, దుబాసి బాబు,కుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, సమ్మెట సంపత్ ,తాళ్ళపెల్లి రమేష్ ,బండారి సదానందం, మోరె తిరుపతి, గంటా కిరణ్ రెడ్డి ,గడ్డం రాఘవేంద్ర, కడారి తిరుమల, తదితరులు పాల్గొన్నడం జరిగింది..

# మహానంది అవార్డు గ్రహీత కి ఘన సన్మానం




జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 14:శుక్రవారం రోజున స్థానిక టీ డబ్ల్యూ జె ఎఫ్ కార్యాలయం హుజూరాబాద్ నందు తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ గారు రవీంద్ర భారతి లో పోచంపల్లి సమ్మయ్య గారిని సామాజిక సేవలో భాగంగా వధూవరుల పరిచయ వేదికను సేవా భావంతో నడుపుతున్నటువంటి పోతిరెడ్డి పేట గ్రామ నివాసి శ్రీ పోచంపల్లి సమ్మయ్య గారిని మహానంది అవార్డు తో ఘనంగా సన్మానించిన సందర్భంగా వారిని ఈరోజు స్థానిక టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఘనంగా స్థానిక పెన్షనర్స్ అండ్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ సందర్భంగా పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గారు మాట్లాడుతూ పోచంపల్లి సమ్మయ్య గారు మహానంది అవార్డు పొందడం పోతిరెడ్డి పేట గ్రామానికి గర్వకారణమని తెలుపుతూ వారు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను ఇంకా మరెన్నో చేపట్టి పోతిరెడ్డి పేట గ్రామా ముద్దుబిడ్డగా రెట్టింపు ఉత్సాహంతో ముందుకు కొనసాగాలని గ్రామ ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎండి ఖాళీ హుస్సేన్ జ్యోతిరావు పూలే కమిటీ మాజీ అధ్యక్షులు సందేల వెంకన్న పెన్షనర్స్ సంఘం నాయకులు బొంగోని వెంకటయ్య ఐలి సతీష్ పోచంపల్లి సమ్మయ్య పోచంపల్లి శ్రీనివాస్ అనిల్ హరీష్ రాజు రాకేష్ కుమార్ మంచికట్ల విజయకుమార్ శనిగరపు ఐలయ్య వేల్పుల భాస్కర్ ఆది కేశవులు పొడి శెట్టి రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలకు పర్మిషన్స్ రద్దు చేయాలి

### జనసేన పార్టీ సీనియర్ నాయకులు..చందు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :14దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తు ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశపెట్టిన విద్య హక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 20 శాతం పేద విద్యార్థులకు విద్య అందించాల్సి ఉండగా పట్టించుకోకుండా ప్రవేట్ యజమానులు దోపిడీకి పాల్పడుతున్నారు. ఇది ఇలా ఉండగా బస్సులు పర్మిషన్ లేకుండా ఫిట్నెస్ కూడా చూసుకోకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుని పట్టించుకోకుండ ఇష్ట రాజ్యంగా నడిపిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్న దోపిడీని ప్రభుత్వం అరికట్టాలన్నారు. వివిధ మండలాల్లో ఉన్న ఎంఈవోలు చూసి చూడనట్టుగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. జిల్లా అధికారులు అస్సలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వెంటనే ప్రైవేట్ పాఠశాలలపై ఒక ప్రత్యేక టీముని ఏర్పాటు చేసి నియమ నిబంధనలను పాటించని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి అని కోరారు

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్



జన సముద్రం : జూన్ 14 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు బృందాలను కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం గుర్తించామని, అదేవిధంగా పెద్దపల్లిలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న పంచాయతీ భవనాన్ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలం లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.రాబోయే గురువారం నాటికి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉండవద్దని, ధరణి దరఖాస్తులను తిరస్కరిస్తున్న నేపథ్యంలో కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని, ఇది ప్రజలకు బహిర్గతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జన్నారం మండలంలో అడిషనల్ కలెక్టర్ సుడిగాలి పర్యటన

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 14 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో శుక్రవారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ సుడిగాలి పర్యటన చేశారు జన్నారం మండలంలోని మిషన్ భగీరథ సర్వే బడిబాట కార్యక్రమాలను సర్వే చేశారుజన్నారం మండలంలోని రేండ్లగూడ కిష్టాపూర్ ధర్మారం గ్రామాల్లో పర్యటించారు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సర్వేను పరిశీలించారు ప్రజలకు మెరుగైన సౌకర్యాల కోసం ఈ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు



## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% రాయితీ కల్పించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన టీజెయు అధ్యక్షుడు ఎండి.షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగేను కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50% రాయితీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు.దానికి వారు సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్,జర్నలిస్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలి:వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి మండల ఇంచార్జ్ వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ డిమాండ్ చేశారు.ధర్మసమాజ్ పార్టీ తరఫున ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.తాము ప్రభుత్వానికి నివేదించిన ప్రతిపాదన నమునా చిత్రాన్ని ఆమోదించాలని శుక్రవారం భువనగిరి మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు .ధర్మసమాజ్ పార్టీ నమూనా ప్రతిపాదన చిత్రంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్,ఉస్మానియా యూనివర్సిటీ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,పండగ సాయన్న, మరియు సమ్మక్క సారలక్క చిత్రాలు ఉన్నాయని తెలిపారు.అణగారిన వర్గాల పోరాట యోధుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ మహనీయులను చిహ్నంలో పొందు పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల నాయకులు జమ్ముల శ్రీకాంత్, రాంబాబు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కడెం మండలం పెద్దమ్మ గుడిలో చోరీ

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 14 కడెం మండలంలోని సింగపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడిలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు తాళాలు పగులగొట్టి చోరీ కి పాల్పడ్డారు గుడిలోకి దూరిన దుండగులు సీసీ టీవీ కెమెరాలు హార్డ్ డిస్క్ సైతం ఎత్తుకెళ్లినట్టు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు ఆలయ పూజారి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యప్తు చేస్తున్నట్లు తెలిపారు



## మండల కోప్షన్ సభ్యులు ఎం.డి అక్బర్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్,పెన్స్ పంపిణీ చేసిన భువనగిరి ఎంపీ చామల,ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసన్నీ ప్రారంభించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్,జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం బడి పిల్లలకు నోట్స్ బుక్స్,పెన్స్ మండల కోప్షన్ సభ్యులు ఎం.డి అక్బర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ రక్త శిబిరంలో పలుగొన్న యువకులు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 14:

శుక్రవారం రోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా హుజరాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఏర్పడిన రక్తదాన శిబిరంలో హుజూరాబాద్ మండల కేంద్రానికి చెందిన యువకులు పాల్గొన్నారు.యువకులకు, బ్లడ్ డొనేట్ చేసేవారికి హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో కరీంనగర్ డా.చందు గారు పాల్గొనీ రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేశారు. డిప్యూటీ డిఎంహెచ్వో డా.చందు గారు మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తం ఇంకొకర్ని ప్రాణాపాయం నుంచి రక్షిస్తుంది.అందుకే ఎవరైనా సరే రక్తదానం చేస్తే ఇంకొకరి ప్రాణాలను రక్షించిన వారమవుతాము అని అన్నారు.



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

అశ్వరావుపేట జనసముద్రం న్యూస్.ఏపీ డిప్యూటీ సీఎం గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మ సేవా సదన్ (వృద్ధాశ్రమం) లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్య ప్రకాష్ రావు, ఆశ్రమ నిర్వాహకురాలు పసుపులేటి అనసూయ, తాడేపల్లి రవి, చిన్నంశెట్టి సత్యనారాయణ, వాసా ఏసుబాబు, తోట దుర్గారావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ డేగల రామచంద్రరావు, కట్టా శ్రీను, కోట బాలు, దండా బత్తుల సుబ్బు, చిక్కం గోపాలకృష్ణ, కురిసెట్టి నాగబాబు నాయుడు, దండా బత్తుల నరేష్, తిరుమల శెట్టి అప్పారావు, మాసా బత్తుల శ్రీను, బండి సురేష్, కొల్లు రమేష్, మాస బత్తుల శరత్ బాబు, కెల్లా సురేష్, బండారు సాయి, సుభాష్, పసుపులేటి ఫణింద్ర, కొట్టే శ్రీనివాసరావు, నరాల శ్రీను, తరిగొప్పుల సూర్యనారాయణ, బసవ రవి.



## వెంపటి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం... చేయిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామ నరసమ్మ

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 14 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో ప్రాథమిక పాఠశాల-ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా 1 తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫామ్స్ , అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన,నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గురుకుల, నవోదయ,క్రీడా పాఠశాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించా లన్నారు. కార్యక్రమంలో.... అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోరుకొప్పుల ఉమారాణి ఉపాధ్యాయ బృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్, రమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులకు ధర్నా

జానసముద్రం జూన్ 14.వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్స్ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో జనరల్ హాస్పిటల్ ముందు శుక్రవారం కార్మికులు ధర్నా చేశారు. కార్మికులకు అఖిలపక్ష ఐక్యవేదిక మద్దతు తెలపడం జరిగింది.జిల్లా ఆస్పత్రిలో రెండు సంవత్సరాలుగా కార్మికుల పేరిట జీతాలు మాయం కావడం జరుగుతుందని దానిపై ఎంక్వయిరీ చేయాలని పలుమార్లు ఐక్యవేదిక కోరిందని, కానీ విచారణ పేరుతో కార్మికుల వేతనాలు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. 148 మంది కార్మికులు పనిచేస్తున్నట్లుగా చూయిస్తూ వారి జీతాలు మాయం చేయడం జరిగిందని, కొందరు వారిని నియమిస్తూ వారి జీవితాలు తీసుకున్నట్లుగా తెలిసిందని, వారి అకౌంట్లో డబ్బులను పరిశీలిస్తే తెలుస్తుందని తెలుపుతూ, ఎంక్వయిరీ పేరుతో మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో స్కూలు ఓపెన్ అయ్యే టైములో డబ్బులు లేక అల్లాడుతున్న కార్మికులు ఈరోజు ధర్నా చేయడం జరిగింది వారికి మద్దతుగా ఏ.ఐ.సీ.యూ.సీ రాష్ట్ర నాయకులు సురేష్ జిల్లా నాయకులు, గోపాలకృష్ణ, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, ఎస్సీ, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు తదితరులు మద్దతు తెలుపుతూ వెంటనే వారి వేతనాలు చెల్లించి ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలను విచారణ చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ అంబులెన్స్ ను మరియు ఆస్పత్రిలోని పాత మరియు కొత్త ఇనుప మంచాలు, తదితరు సామాన్లు టెండర్ లేకుండా అమ్ముకున్నారని వాటిపై విచారణ చేసి దోషులను




శిక్షించాలని, ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. వెంటనే జిల్లా కలెక్టర్ గారు ఎమ్మెల్యే గారు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు దీనిపై చర్యలు తీసుకోవాలని బాధ్యులను శిక్షించాలని లేనియెడల ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని తెలిపారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ జూన్14: హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం, జగిరిపల్లి గ్రామంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బండారి గట్టయ్య గారి తల్లి గారు , బూడిద పల్లి గ్రామంలో, దోనికెన రాజయ్య గారు , వెన్నంపెల్లి గ్రామంలో మారుపాక మహేష్ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు పరామర్శించడం జరిగింది.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు వారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు



## ఖానాపూర్ కడెం మండలాలలో ఈదురుగాలులతో భారీ వర్షం

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 14 ఖానాపూర్ కడెం మండలాలలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో ఉరుములతో మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది ఈ వర్షాలతో రెండు మండలాలలో చల్లటి వాతావరణం ఏర్పడింది విద్యుత్ సరఫరా ఆగిపోయి ఇబ్బందిగా ఏర్పడ్డది వాహనాల రాకపోకలు ఇబ్బందిగా ఏర్పడ్డాయి



## బండి సంజయ్ కి శుభాకాంక్షలు వెల్లువ..

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 14:కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించిన శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలవడనికి శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ బయలుదేరి వెళ్లి వారిని ఢిల్లీలోని స్థానిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మండల అధ్యక్షులు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్,హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు,కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి సైదపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,తిమ్మాపూర్ మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,మనకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఇల్లంధకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, రెడ్డి,హుజురాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు అక్కతి వాసు,జమ్మికుంట రూరల్ మండల ఉపాధ్యక్షులు ఎగ్గేటి హరీష్,శ్రవణ్ మరియు మల్లారెడ్డి గార్లు



## ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ స్కూలే ముద్దు

జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తిజూన్ 14:హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి బాలసభ కార్యక్రమం ను ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరగా దీనిలో భాగంగా విద్యార్థుల లో దాగివున్న నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు విద్యార్థుల కొరకు విద్యార్థుల చేత ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, కథలు, పద్యాలు,సామెతలు,పొడుపు కథలు,మంచి పాటలు చదివి వినిపించడం జరిగింది దీని వలన విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, భాషా సామర్థ్యం,పెరుగుతాయి అని ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురామ్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, వెంకట సుహాసిని, వాసంతి, శ్రీదేవి, అనిత పాల్గొన్నారు



## బీబీనగర్ పెద్ద చెరువు కట్ట,తూము నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పెద్ద చెరువు కట్ట మరియు తూము నిర్మాణ పనులను ఇరిగేషన్ అధికారులతో పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్, మండల కాంగ్రెస్ పార్టీ సురకంటి సత్తిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి,పంజాల సత్తయ్య గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,పంజాల శ్రీకాంత్ గౌడ్,టంటం రాఘవేందర్,బెండ ప్రవీణ్,నారగోని మహేష్,బద్దం వాసుదేవ రెడ్డి, ఉప్పలాంచి శ్రీకాంత్,పిట్టల శ్రీనివాస్,నెల్లుట్ల చంద్రవాస్,కాసుల సాయి,మహేష్, బీబీనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, బీబీనగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహాధర్నా జయప్రదం చేయాలని శ్రీనివాస్ యాదవ్

వెల్దండ,జూన్,15(జనసముద్రం న్యూస్)ఈనెల 15న ఇందిరాపార్కు దగ్గర తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ జనసభ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి మహబూనగర్ జిల్లా %దీజ% జనసభ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వివిధ బీసీ కుల, సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు,మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం,కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా కులగణనకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. కులగణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకొని, విధివిధానాల కోసం నిపుణుల కూడిన కమిటీ వేయాలని ప్రభుత్వానికి సూచించారు,మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచకుండా ఆఘమేఘాల మీద ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ గారు. బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి రాజేందర్ గారు సదానందం గౌడ్ గారు. మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య గారు సర్పంచ్ అంజి యాదవ్ గారు కల్వకుర్తి కౌన్సిలర్ నూనె శ్రీనివాస్ యాదవ్ గారు పర్వతాలు యాదవ్ గారు బీసీ సంఘం నాయకులు గంగాధర్ గారు వెంకటయ్య గారు తదితరులు పాల్గొన్నారు



## ఎంపీ చామలను మర్యాదపూర్వకంగా కలిసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-భువనగిరి పార్లమెంట్ ఎంపీగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారి బీబీనగర్ మండలానికి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,ఎంపిటిసి టంటం భార్గవ్,మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్,బీబీనగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,సోమ శివకుమార్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ కళాశాలల్లోని సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలి - ప్రిన్సిపల్ శేషబాబు

జన సముద్రం న్యూస్ ,పినపాక, జూన్ 14.ప్రభుత్వ కళాశాలల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మెరుగైన విద్యను అందిస్తున్నామని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషబాబు తెలియజేశారు. పినపాక మండలం, బయ్యారం గ్రామంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పినపాక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల విషయమై ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం సైతం అందుబాటులో ఉందని, కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందిస్తున్నట్లుగా తెలిపారు. దూరం నుంచి వచ్చే అబ్బాయిలకు హాస్టల్ సౌకర్యం ఉందని, అమ్మాయిలకు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అందించే సౌకర్యాలను, కళాశాలలో గల సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





## బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి జూన్ 14:హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం, జగన్నాథ పూర్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సుదర్శన్ తండ్రి ఎల్లయ్య మరియు గూటం రాజిరెడ్డి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారపల్లి సుదీర్ కుమార్ పరామర్శించరు అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు మరియు ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని కూడా పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి ఎంపీపీ మేకల సప్న వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొల్ల మహేందర్ సాతూరి చంద్రమౌళి వోడి తల యువసేన వ్యవస్థాపద్యక్షులు చిట్టి గౌడ్ గోడిశాల వినయ్ గౌడ్ వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు..



## డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ :- జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్.

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.14 జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య విద్యాశాఖ అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. 20వ తేదీన ఏదైనా కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు 27వ తేదీన మాపప్ డే రోజున వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి మాట్లాడుతూ 1-19 పిల్లలకు మాత్రలు వేయబడుతుందని, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరంలో పిల్లలకి సగం మాత్ర, రెండు నుంచి 19 సంవత్సరాలు పిల్లలందరికీ పూర్తి మాత్రగా డోస్ ఇవ్వబడుతుందని, ఇది నమిలి మింగాలని, ఎట్టి పరిస్థితుల్లో పిల్లలు మాత్రలను ఇంటికి తీసుకెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్. పి డిప్యూటీ సీఈఓ నర్మద, జిల్లావైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి, డాక్టర్ అంబరీష్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, జిల్లా వైద్య విద్యా సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచలం దాసాంజనేయ స్వామివారి ఆలయ తొలి నిర్మాతల పేర్లు తొలగించిన ఆలయ పునరుద్ధరణ కమిటీ

జనసముద్రం జూన్ 14 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. దివ్య క్షేత్రమైన భద్రాచలం తాత గుడి సెంటర్లో సుమారు 100 సంవత్సరాల చరిత్ర గల దాసాంజనేయ స్వామి వారి దేవాలయం ఉండేది. ఈ ఆలయాన్ని భక్తుల సహాయ సహకా రాలతో యశోద నరసింహమూర్తి అను వైశ్య భక్తుడు ఈ ఆలయం నిర్మాణం జరిపించారు. గత 30 ఏళ్ల క్రితం వరకు భద్రాచలంలో ఈ ఆలయం ఉన్న తాత గుడి సెంటర్ ముఖ్యమైన ప్రదేశంగా ఉండేది. భద్రాచలంలో గణపతి నవరాత్రులు దేవి నవరాత్రులు మరియు రాజకీయ పార్టీల స్వచ్ఛంద సంస్థల సమావేశాలు కూడా తాత గుడి సెంటర్లో ఉన్న దాసాంజనేయ స్వామి వారి ఆలయం వద్దన జరుగుతుం డేవి. పైన తెలిపిన దేవాలయం వద్ద జరుగు సమావేశాలకు ఆలయ నిర్మాత యశోద. నరసింహమూర్తి గారి అనుమతి తీసుకోవలసి వచ్చేది. ఈ ఆలయ నిర్వహణ బాధ్యతలు ఆలయ నిర్మాత తో పాటు అప్పటి ఆలయ అర్చకులు స్వర్గీయశేషం .సుదర్శ నాచార్యులు కూడా చూస్తూ ఉండేవారు. గత రెండు సంవత్సరాల నుండి కొందరు భక్తులు ఈ దేవాలయ పునరుద్ధరణకు ముందుకు వచ్చి ఈ ఆలయ లో దాసాంజనేయ స్వామి వారితో పాటు,శివాలయం ,గణపతి ,సుబ్రహ్మణ్యస్వామి, నాగదేవతలతో దాసాంజనేయ స్వామి వారి దేవాలయాన్ని భక్తులు ఆనందించే విధంగా ఆలయ పునరుద్ధరణ చేశారు. ఆలయంలో పూజాది కాలు మంచిగానే జరుగుచున్నవి. ఇది ఇలా ఉండగా పునరుద్ధరించబడిన దేవాలయం వద్ద ఆలయం పునర్ నిర్మాణం పేరుతో ఆర్థికంగా సహాయం చేసిన వారి పేర్లతో ఒక శిలాఫలకం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ శిలాఫలకంలో గతంలో ఆలయ నిర్మాణం కోసం కృషిచేసిన అప్పటి ఆలయ నిర్మాత యశోద నరసింహమూర్తిపేరు, ఆలయ అభివృద్ధికి



అన్ని విధాల కృషిచేసి భక్తుల మెప్పు పొందిన అప్పటి అర్చకులు స్వర్గీయ సుదర్శనాచార్యుల పేర్లు శిలాఫలకం పై లేకపోవడంతో వారి వారసులు మరియు భక్తులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. శ్రీ యశోద నరసింహమూర్తి గారు ఆలయ నిర్మాణం కొరకు కృషి చేసిన విషయాన్ని 2004 సంవత్సరంలో మీడియాలో వార్త కూడా రావడం జరిగింది. ప్రస్తుత ఆలయ కమిటీ వారు ఈ విషయం గుర్తించి శిలాఫలకంపై ఆలయ పూర్వ నిర్మాత మరియు ఆలయ అభివృద్ధికి కృషిచేసిన అప్పటి అర్చకుని పేర్లు కూడా శిలాఫలకంపై పెట్టాలని భక్తులు కోరుతున్నారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడికి సన్మానం

### నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వసుకుల సత్యనారాయణ కు ఘనంగా సన్మానం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:14 దేవరకొండ పట్టణానికి చెందిన వసుకుల సత్యనారాయణ గత 24 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో అన్ని వర్గాలతో మమేకమై సామాజిక ఉద్యమాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా సేవ కార్యక్రమంలో పాల్గొని వృత్తిపరంగా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పుట్టంగండిలో పనిచేస్తూ లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు , మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా,అంబేద్కర్ వాదిగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజల మెప్పు పొందుతూ సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉంటూ సేవలందిస్తున్నందుకు గాను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందు ముందు ఎన్నో పదోన్నతులు పొందుతూ, ఉద్యోగ పరంగా, సమాజానికి, సంఘానికి, సమాజ శ్రేయస్సుకు సహకారిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య, జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, రాస మల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, సయ్యద్ అజ్మతుల్లా, కోప్పరి శ్రీను,వనం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## సొంతగుటికి చేరిన లంకదాసరి కళ్యాణ్

(జనసముద్రం న్యూస్ సైదాపూర్ మండలం)శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆఫీసులో జరిగిన సైదాపూర్ చిగురుమామిడి మండల సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశానంతరం సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి సిపిఐ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి గార్లు లంకదాసరి కళ్యాణ్ కు సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ పార్టీ భలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ బోయిని అశోక్, బత్తుల బాబు, చాడా శ్రీధర్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి ,వొడ్నాల వేంకటేష్, శ్రీనివాస్, సమ్మయ్య, రాజేషం,ఒజ్జ కొంరయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు



## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ చామల,ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలో విద్య ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా పేద విద్యార్థులకు అండగా ఉంటుందని భువనగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని విధాలుగా అన్ని పాఠశాలలకు తన వంతు సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు,మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి అలివేలు,పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,గూడూరు నిఖిల్ రెడ్డి,గడ్డం బాల్రెడ్డి,దండెం ప్రభాకర్,ఎండీ. అక్బర్,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,బండమీది శ్రీరామ్ గౌడ్,ఆలేటి నర్సింగ్ రావు,కోరిమీల్ల చిన్న గోపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గురుకులాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని గురుకులాలలో మౌలిక వసతులు కల్పించాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి కుమార్ ఆధ్వర్యంలో యాదాద్రి రివిజనల్ కోఆర్డినేటర్ రజనికి వినతి పత్రం అందజేశారు. గతంలో గురుకులాలలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు గురుకులాలను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు సూరారం జానీ తదితరులు పాల్గొన్నారు.



## కొండమడుగు పెద్దమ్మతల్లి కళ్యాణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి కళ్యాణంలో పాల్గొన్న తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్,భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,బీబీనగర్ మండల అధ్యక్షులు ఎరుకల సుధాకర్ గౌడ్,బీబీనగర్ స్థానిక జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,బీబీనగర్ మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య,తాజా మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,ఆలయంలో శుక్రవారం అన్నదానం చేసిన వట్నాల విజయసింహారావు అక్షిత ,గ్రామ సెక్రెటరీ అలివేలు,తాజా మాజీ సర్పంచులు,వార్డ్ సభ్యులు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు మృతి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 14గూడూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తెల్లవారుజామున బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపై మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వెళ్తున్న జామండ్ల కర్ర లోడుతో వెళ్తున్న లారీ ఒక్కసారి గా అదుపుతప్పి బీభత్సం సృష్టించి ప్రయాణికుల మీద పడగా అక్కడికక్కడే పాపారావు సీఐ గన్ మెన్ మరియు దేవందర్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉపాధ్యాయుడు చనిపోయారు.. బోల్తా పడ్డ లారీని లేపడానికి స్థానిక పోలీసులు నానా అవస్థలు పడ్డారు వీరు ఇద్దరు కూడా కొద్దిసేపట్లో విధుల్లోకి హాజరయ్యే లోపే ఒక్కసారిగా మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గూడూరు మొత్తం ఒక్కసారిగా శోకసముద్రం అలుముకున్నాయి.. మృతదేహాలను వెలికి తీసిన అనంతరం గూడూరు మార్చురి కీ తరలించారు.. లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం తోనే ప్రమాదనికి కారణం అయి ఉండొచ్చు అని స్థానికులు చెబుతున్నారు.. విషయం తెలవగానే జిల్లా ఎస్పీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ.... సహాయక చర్యల పర్యవేక్షణ... చేసినారు




## రాష్ట్ర న్యాయవాదుల వృత్తి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఐలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 15,16 తేదీలలో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో జరిగే రాష్ట్ర న్యాయవాదుల వృత్తి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని భువనగిరి బార్ హాల్లో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ బబ్బూరి హరినాథ్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి,పిపి గజ్జల రవీందర్ రెడ్డి,బార్ వైస్ ప్రెసిడెంట్ కలకుంట్ల జయ,బార్ జనరల్ సెక్రెటరీ కుక్కదువ కృష్ణ,ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లపల్లి కుమార్,సురకంటి జంగారెడ్డి,వై రేణుక,సురేష్,మల్లేష్,జంగయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గుడిని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి:బలరాం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని భువనగిరి బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం డిమాండ్ చేశారు.హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మద్ది ఆంజనేయ స్వామి కిప్రత్యేక పూజలునిర్వహించినఏలూరు ఎంపీ పుట్టా మహేష్

జనసముద్రం న్యూస్ జూన్ 14 ఏలూరు జిల్లా ప్రతినిధిజంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ పార్లమెంటు పరిధిలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికయువత తమ వ్యక్తిగత సమాచారం తమ కార్యాలయం లో ఇవ్వాలని కోరిన ఎంపీ పరిశ్రమలు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం ఇప్పటికే రహదారులు మరమ్మతులు నిర్వహించేందుకు కలెక్టర్ తో సమావేశం నిర్వహించాంనిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం పార్లమెంటు సమావేశాల్లో ఆయిల్ పామ్ రైతుల సమస్యలు లేవనెత్తుతాం రానున్న ఆరు నెలల్లో ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చేందుకు ప్రణాళిక తొలి ఐదు సంతకాలపై చంద్రబాబు ఆచరణ ను తప్పక అమలు చేస్తాం.



## పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో స్వీట్స్ పంచిన మంత్రి సవిత.

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ జనసముద్రం న్యూస్ జూన్, 14 రిపోర్టర్ అనిల్ కుమార్ సీఎం చంద్రబాబు కాబినెట్ లో పలువురు కి మంత్రి పదవులు మరియు శాఖ లు కేటాయించిన ముఖ్య మంత్రి – సాధారణపరిపాలన శాఖ, శాంతిభద్రతలు పవన్ కల్యాణ్ – పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణ, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ నారా లోకేష్ – మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్. కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్(ఆర్టీజీ) వంగలపూడి అనిత – హోంశాఖ, విపత్తు నిర్వహణ అచ్చెన్నాయుడు – వ్యవసాయం, సహకార,మార్కెటింగ్, పశుసంవర్ధక కొల్లు రవీంద్ర – గనులు, జియాలజీ, ఎక్సైజ్ నాదెండ్ల మనోహర్ – ఆహార, పౌరసరఫరాలు పొంగూరు నారాయణ – మున్సిపల్ పరిపాలన,పట్టణాభివృద్ధిసత్యకుమార్ యాదవ్ – ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య నిమ్మల రామానాయుడు – జలవనరుల అభివృద్ధి ఎన్?ఎండీ ఫరూక్ – న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమం ఆనం రామనారాయణరెడ్డి – దేవదాయ పయ్యావుల కేశవ్ – ఆర్థికం, ప్రణాళిక, వాణిజ్య పన్నులు అనగాని సత్యప్రసాద్ – రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు కొలుసు పార్థసారథి – గృహనిర్మాణం, సమాచార శాఖ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి – సాంఘిక సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాలు గొట్టిపాటి రవికుమార్ – విద్యుత్ శాఖ కందుల దుర్గేష్ – పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ గుమ్మడి సంధ్యారాణి – మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం బీసీ జనార్ధన్ రెడ్డి – రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడులు టీజీ భరత్ – పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి. ఎస్.సవిత – బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేతలివాసంశెట్టి సుభాష్ – కార్మిక, పరిశ్రమలు, బీమా, వైద్య సేవలు కొండపల్లి శ్రీనివాస్ – ఎంఎస్?ఎంఈ, సెర్ప్, ఎన్?ఆర్ ఐ వ్యవహారాలు మండిపల్లిరామ్?ప్రసాద్ రెడ్డి – రవాణా, యువజన, క్రీడలు మొదలగునవి.

# సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

## బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలు వెంటనే పూర్తి చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తర్వాత ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అట్టహాసంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేర పని పూర్తి చేసి దాదాపు పని నిలిచి పోయి మూడు నెలల సమయం గడిచి పోయిందని. ఈ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మేర మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని. బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బందిగా మారి మరియు ప్రమాదాలు కూడా జరగుతున్నవని. ఉన్న రోడ్డులో మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడి క్రాస్ చేసేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారనీ. ఇలా చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారిపోయిందని. రానున్న వర్షాకాలంలో కూడా రహదారి బురదమయంగా మారి వాహనాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రస్తుతం పనులు నిలిపివేయడంతో పట్టణ ప్రజలు రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చెపట్టారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కావున వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ప్రయణానికి అనుకూలంగా మార్చగలరని అదేవిధంగా



డివైడర్ల ప్రారంభంలో 300 మీటర్ల దూరం నుండి రోడ్డు మౌంటెడు రేడియం ఇండికేటర్లు, ప్లాస్టికన్ స్టిక్సు తరహా రోడ్డు డివైడరసీ ఏర్పాటు చేయించి ప్రమాదాలను నివరించగలరని, వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, అనుమాండ్ల రాజశేఖర్, తాడురి శివకృష్ణ, వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్ గుండేటి శివ, స్వర్గం కళ్యాణ్, కొత్త అఖిల్, పొన్నాల అజయ్ పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న శ్రీవారిసేవలో ఎన్డీఏ కూటమి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వాం`కాతిరు మల, జూన్14 : ద్వారకాతిరుమలగ్రామం రాష్ట్రదేవాలయాలలో ప్రముఖ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏలూరు ఎన్డీఏ కూటమి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు, వివిధ హోదాలో గల ఆలయ అధికారులు పుట్టా మహేష్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు స్వామి అమ్మవార్ల ప్రత్యేకదర్శనం పూజలు వేద పండితుల చేత ఆశీర్వచనం అనంతరం స్వామివారి శేష వస్త్రాన్ని స్వామివారి చిత్రపటాన్ని పుట్టా మహేష్ కు ఆలయ మర్యాదలతో ఈవో వేంద్ర త్రినాధరావు అందించారు. అనంతరం మీడియాతో.పుట్టా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం నేను చేసే విధి నిర్వహణలో స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాను అని ఏలూరు జిల్లా పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించినందుకు రాబోయే రోజుల్లో పార్లమెంటు పరిధిలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకుప్రణాళిక రూపొందిస్తున్నారని యువత తమ వ్యక్తిగత సమాచారం తమ కార్యాలయం లో ఇవ్వాలని కోరిన ఎంపీపరిశ్రమలు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాంఇప్పటికే రహదారులు మరమ్మతులు నిర్వహించేందుకు కలెక్టర్ తో సమావేశం నిర్వహించాంనిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాంపార్లమెంటు సమావేశాల్లో ఆయిల్ పామ్ రైతుల సమస్యలు లేవనెత్తుతాంరానున్న ఆరు నెలల్లో ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చేందుకు ప్రణాళిక తొలి ఐదు సంతకాలపై చంద్రబాబు ఆచరణ ను తప్పక అమలు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ఏలూరు జిల్లా సెక్రటరీ కూరాకుల బుజ్జి యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు, టిడిపిసీనియర్ నాయకులు.గువ్వల మావుళ్ళరావు, ఏలూరు జిల్లా టిడిపి శ్రేణులు. గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్రీవారి సేవలో ఎన్ డి ఏ కూటమి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్



# స్వచ్ఛంద రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి.. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 14 జనసముద్రం న్యూస్ అనంతపురం జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్, గత కొద్ది కాలంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు రక్తదాన శిబిరాములు నిర్వహణలో సహకరించిన వారికి కలెక్టర్ వినోద్ కుమార్ వారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమానికి అనంతపూర్ కి చెందిన జుట్టూరు మహేష్ బాబుకి ఇప్పటివరకు దాదాపు 77 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా నేడు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ ఆహ్వానించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు, అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు మీ సంస్థ రక్త బంధం ఆర్గనైజేషన్ రెడ్ క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో సహకరించినందుకు మీకు జ్ఞాపకం అందజేస్తూ సన్మానిస్తున్నాం అని రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టురు మహేష్ బాబు ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అని అన్నారు, అనంతరం రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టూరు మహేష్ బాబు మాట్లాడుతూ జూన్ 14న ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా నన్ను ఘనంగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఆపద సమయాల్లో అవసరమైన వారికి మానవతా దృకల్పంతో స్వచ్ఛంద రక్తదానం నకు సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు 18 సంవత్సరాలు నిండి కనీసం 45 కేజీలు బరువు కలిగిన వారు ఎవరైనా లింగ బేధం లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛంద రక్తదానం చేయవచ్చునని ప్రతి మనిషి మానవత దృకల్పంతో ముఖ్యంగా యువతీ యువకులు ముందుకు రావాలని రక్తదానం మానవతకు సంకేతమని మనిషి ప్రమాదాల్లో ఉన్నప్పుడు ఆపేసిన సమయాల్లో ఉన్నప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్త సహాయం అవసరమవుతుందని ఈ రక్త సహాయం మనిషికి మానవత్వంతో స్పందిస్తే తప్ప ఏ షాపుల్లోనూ ఏ మాల్ లోను లభించదు కావున ప్రతి మనిషి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనిరక్తదాతల దినోత్సవ ప్రాధాన్యతను గురించి రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మహేష్ బాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు





# రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

### మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం.

### ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు బడేటి రాధ కృష్ణయ్య(చంటి) తెలిపారు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 14 ఏలూరు, జూన్, 14... ఆరోగ్యవంతమైన ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి)తెలిపారు. శుక్రవారం స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో శాసన సభ్యులు బడేటి చంటి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరోకరికి ప్రాణదానం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తాన్ని సేకరించి ప్రాణాపాయంలోవున్న వారికి సేవలందించడంలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసిన రక్తదాతలను శాసన సభ్యులు చంటి ప్రత్యేకంగా అభినందించారు. స్వచ్ఛంధ రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడే రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపే అవకాశంగా ప్రపంచ రక్తదాత దినోత్సవం జరుపుకొనే ముఖ్యఉద్ధేశ్యమన్నారు. రక్తదానం చేయడం వలన కొందరి నిండుప్రాణాలను కాపాడటంతోపాటు, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ దృష్ట్యా ఆరోగ్యవంతులు, యువత, రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ప్రతి నెల రూ. 25 వేలు విరాళంగా ఇస్తున్న అడుసుమిల్లి సుబ్రహ్మణ్యాన్ని అభినందించారు. ఏలూరు జిల్లా కేంద్ర ఆసుపత్రిని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అవసరమైన నిధులను తీసుకురావడానికి కృషిచేస్తామని తెలిపారు. ఏలూరు ప్రజలు తమపై ఎంతో విశ్వాసంతో ఉంచిన బాధ్యతను అంకితబావంతో 24 గంటలు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషిచేస్తానని అన్నారు. తొలుత రెడ్ క్రాస్ ఆవరణలో మొక్కలు నాటి, రక్తదాన సేకరణ మొబైల్ వాహనంలో రక్తదాన శిబిరాన్నిఆయన



ప్రారంభించారు. అనంతరం రెడ్ క్రాస్ సేవలలో భాగస్వాములైన పలువురు దాతలకు, అధికార, అనధికారులకు, సిబ్బందిని ఆయన సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏలూరు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు గురించి వివరించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఉచితంగా విద్యనభ్యసించిన వారికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సహకారంతో ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. శర్మిష్ట, సూపరింటెండెంట్ విజయ, డిసిహెచ్ పాల్ సతీష్, ఆలపాటి నాగేశ్వరరావు, నిర్మల, ఆర్.ఎన్ ఆర్ ,మాస్టర్ కృష్ణారావు, డా. వరప్రసాద్, హౌసింగ్ డి యం రవికుమార్,సెట్వెల్ సీఈవో మెహ్రాజ్,డిప్యూటీ డి యం హెచ్ వో నాగేశ్వరరావు,పలువురు డాక్టర్లు, దాతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాచర్ల నుండి సాగర్ మాత ఆలయం వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తల పాదయాత్ర

జనసముద్రంన్యూస్, జూన్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.

పట్టణంలోని 30 , 31వ వార్డులకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా కార్యకర్తలు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎమ్మెల్యే గా గెలిస్తే మాచర్ల పట్టణం నుండి నాగార్జునసాగర్ లోని సాగరమాత గుడి వద్దకు పాదయాత్ర చేస్తామని మహిళలు మొక్కుబడి మొక్కుకున్నారు. ఇక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ 33,318 ఓట్లతో విజయం సాధించటంతో మొక్కు చెల్లించుకునేందుకు పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు , ఎనుముల కేశవరెడ్డి, లెనిన్ బాబు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు



## పోలీసు సిబ్బంది యొక్క సమస్యలపై ఎస్పీ డి శ్రీమతి మేరీ ప్రశాంతి పరిష్కారం చర్యలు తీసుకుంటాను

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 14 ఏలూరు టౌన్ పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యలపై ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించినారు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ వారి యొక్క సమస్యలు గురించి ఎస్పీ తెలియ చేసినారు. జిల్లా ఎస్పీ గ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తూ పోలీస్ సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ .1 సాల్మన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రెండు దశాబ్దాల తర్వాత మాచర్ల గడ్డపై విజయోత్సవ ర్యాలీ

జనసముద్రం న్యూస్, జూన్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, కారంపూడి.మాచర్ల నియోజకవర్గ చరిత్రలోనే కనీవినీ ఎరుగని మెజార్టీతో విజయం సాధించి, రాక్షస పాలనను కూకటివేళ్లతో సహా పెకిలించి మాచర్ల గడ్డపై తెలుగుదేశం పతాకం ఎగురవేసి మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేయుచున్న మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి 15.6.24 శనివారం ఉదయం 10 గంటలకు కారంపూడి మండలం పేటసన్నిగండ్ల గ్రామం ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి ఘన స్వాగతం పలుకుతూ కారంపూడి, దుర్గి, మాచర్ల పట్టణం మీదుగా వెల్దుర్తి వరకు జరగనున్న విజయోత్సవ ర్యాలీలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మాచర్ల తెలుగుదేశం పార్టీ కోరడమైనది .



## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా - పెనుకొండ ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్

శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం జనసముద్రం న్యూస్ జూన్ 14, రిపోర్టర్ అనిల్ కుమార్. నేడు శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలోని బీరప్ప స్వామి కళ్యాణ మండపంలో పరిగి మండల వ్యాప్తంగా వున్న మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసిన పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ శ్రీమతి కే.వి.ఉషాశ్రీచరణ్.

# స్టీల్ ప్లాంట్ కై నాడు రక్త తర్పణం-నేడు రక్తదానం



జనసముద్రం న్యూస్, ఉక్కునగరం,విశాఖపట్నం,జూన్14విశాఖ స్టీల్ ప్లాంట్ కై నాడు రక్త తర్పణం-నేడు రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరూ ధన్యజీవులే అని ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్, ఎన్నారై హాస్పిటల్ మెడికల్ డీన్ డాక్టర్ సుధాకర్ అన్నారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం డాక్టర్ అంబేద్కర్ కళాక్షేత్రం ( సి డబ్ల్యు సి-1) లో "స్టీల్ ప్లాంట్ రక్షణకై-రక్తదానం చేద్దాం"అనే మహోన్నత ఆశయంతో 7సారి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీనిలో ఇండియన్ రెడ్ క్రాస్, లైన్స్ క్లబ్, లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ వారు రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్ర రాష్ట్రంలో అవతరించడానికి ఆనాడు 32 మంది ప్రాణత్యాగం చేశారని దానిలో మా కుటుంబ సభ్యులకు కూడా భాగస్వామ్యం అయ్యారని ఆయన గుర్తు చేశారు. దీని రక్షణకై నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో రక్తదానం చేసి ప్రజలకు రక్తాన్ని ఇవ్వడానికి కూడా స్టీల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని గడచిన ఏడు సంవత్సరాలుగా దీనిని నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. ఇకనైనా ప్రభుత్వాలు దీనిని కాపాడడం కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలలో రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న స్టీల్ సిఐటియు కార్యకర్తలు ఈ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. నేడు ప్రపంచానికి కోట్లలో రక్తం అవసరమైతే మన వద్ద లక్షలలోనే అందుబాటులో ఉందని ఆయన వివరించారు. ఒక వ్యక్తి రక్తదానం ద్వారా 10 మంది రోగులకు అవసరమైన చికిత్స చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. కనుక ఇటువంటి రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ నేటి యువతరంలో మరింత అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు. దీనిని సందర్శించిన ప్రముఖులు స్టీల్ ప్లాంట్ సి ఎం డి శ్రీ అతుల్ భట్, డైరెక్టర్స్, సి ఐ ఎస్ ఎఫ్ కమాండెంట్ ఆసిఫ్ అహ్మద్, స్టీల్ ప్లాంట్ ఉన్నత అధికారులు మరియు 78వ కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు, పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, టివికె రాజు, కె.వి సత్యనారాయణ, పుల్లారావు, నీలకంఠం, మరిడయ్య, బి ఎన్ మధుసూదన్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, స్టీల్ ప్లాంట్ ఒప్పంద కార్మిక సంఘం ప్రతినిధులు ఓ వి రావు, జి శ్రీనివాస్, వివి రమణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో రక్తదాతలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణంలో త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**పురపాలక సంఘ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము**

**త్రాగునీరు.... డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి పెట్టాలి:ఎమ్మెల్యే రాము**

**గత ప్రభుత్వ తప్పిదానికి.... ప్రజలెందుకు కష్టపడాలి**

**వాటర్ ట్యాంకులతో పని లేకుండా త్రాగు అందించ డమే నా లక్ష్యం**

**ప్రజల మంచి కోసం నేనేం చేయాలో అధి కారులు చెప్పాలి**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.14. గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ వాటర్ వర్క్స్.... ఇంజనీరింగ్ అధికారులు మరియు 36 వార్డుల పరిధిలోని సచివాలయ ఇమ్యూనిటీ కార్యదర్శులతో ఎమ్మెల్యే శుక్రవారం రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తొలిసారి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే రాముకు కమిషనర్ సుబ్రహ్మణ్యం.... మున్సిపల్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి గౌరవ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యలకు గల కారణాలను సంబంధిత శాఖల అధికారుల ద్వారా ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై ఇప్పుడు సంజాయిషి ఇవ్వనవసరం లేదని.... ప్రజల సమస్యల పరిష్కారానికి ఏ విధంగా చర్యలు తీసుకోవాలో దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు. సమస్యల పరిష్కారానికి తాను ఏం చేయాలో అధికారులు చెప్పాలని.... ప్రభుత్వపరంగా అధికార యంత్రాంగానికి అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యలకు గల కారణాలు.... అమృత్ ఫేజ్ 1, ఫేజ్ 2, పనుల వివరాలను సంబంధిత అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత విధానాల వల్ల కలిగిన నష్టాన్ని సమావేశంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు రాముకు తెలియజేశారు. గతంలో హెడ్ వాటర్ వర్క్స్ కు విద్యుత్ లైన్ నేరుగా ఉండడంతో కరెంటు కోతలు ఉండేవి కాదని..... గత ప్రభుత్వ హయంలో హెడ్ వాటర్ వర్క్స్ వచ్చే విద్యుత్తు లైన్ కు పలుచోట్ల కనెక్షన్లు ఇవ్వడంతో..... హెడ్ వాటర్ వర్క్స్ లో కూడా విద్యుత్ కోతల సమస్య తలెత్తి నీటి పంపింగ్ కు ఇబ్బందులు తలెత్తుతున్నాయని యలవర్తి చెప్పారు. డ్రైనేజీ.... త్రాగునీటి సమస్యలకు గల ముఖ్య కారణాలను అధికారుల నుండి విషయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాము....... సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ %ూవ%లు,తమకు కేటాయించిన వార్డుల పరిదిలో ఎన్ని ఇంటర్ కనెక్షన్స్ ఉన్నాయో వెరిఫై చెసి....రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిషనర్ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. అదేవిధంగా సచివాలయ ఇమ్యూనిటీ కార్యదర్శులు క్షేత్ర స్థాయి సమస్యలు గుర్తించాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేనిగండ్ల రాము మాట్లాడుతూ త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలతో నిర్వహించిన అమృత్ స్కీం పనులు కూడా గత ప్రభుత్వం సక్రమంగా చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. అమృత్ స్కీం ద్వారా వేసిన కొత్త ట్యాప్ లకు.... పాత పైప్ లైన్ల నుండి కనెక్షన్లు ఇవ్వడం వలన త్రాగు సమస్య తగ్గకపోగా మరింత పెరిగిందని ఆయన అన్నారు.ప్రతి ఇంటికి ట్యాంకులతో పని లేకుండా త్రాగు నిరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నేను ఏం చేయాలో అధికారులు చెప్పాలని.... ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మనందరం కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశంలో అధికారులను ఉద్దేశించి అన్నారు. రివ్యూ సమావేశంలో కమిషనర్ సుబ్రమణ్యం, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణా రావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ప్రతిపక్ష నేత లింగం ప్రసాద్, సీనియర్ మాజీ కౌన్సిలర్ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పురపాలక సంఘ పరిధిలోని అధికార యంత్రాంగం.... సచివాలయ కార్యదర్శులు..... పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## 30వ వార్డు ఎస్సీ సోదరుల పాదయాత్ర - వాటర్ బాటిల్స్ అందజేత

జనసముద్రంన్యూస్, జూన్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల పట్టణంలోని 30వ వార్డు చెందిన ఎస్సీ సోదరులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం మాచర్ల నుండి సాగర్ మేరీమాత చర్చి దగ్గరకు పాదయాత్రగా బయలు దేరారు. ఈసందర్భంగా ఎస్సీ సోదరులకు మార్గమధ్యలో దాహమేస్తే తాగటానికి టీడీపీ నాయకులు మంచినీళ్ల బాటిల్స్ అందజేశారు .



## కన్నాపురం గ్రామంలో తెలుగుదేశం - జనసేన-బిజెపి, కార్యకర్తల సంబరాలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ జూన్ 14,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలోని 14/06/2024 మధ్యాహ్నం నుండి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు కూటమి గెలిచిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్, టౌన్ అధ్యక్షులు,బొమ్మ. వెంకటరామ గంటలయ్య,సమక్షంలో డిజే బాక్సులతో , బైక్ ర్యాలీలతో కన్నాపురం గ్రామంలో సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-1, షేక్ బాజీ, ఎంపీటీసీ-2, కాగితాల గణపతి, సెక్రెటరీ , తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు , జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు ,బిజెపి శ్రేణులు,ఈడ్పుగంటి.మనోహర్ చౌదరి పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి



జనసముద్రంన్యూస్, జూన్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యునిగా రికార్డు మెజార్టీ విజయం సాధించిన జూలకంటి బ్రహ్మారెడ్డి విజయోత్సవ ర్యాలీ ఈనెల 15వ తేదీన అనగా శనివారం ఉదయం 10 గంటలకు కారంపూడి మండల పరిధిలోని పేటసన్నెగండ్ల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కోరారు.



## ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు చేగువేరా జయంతి

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 14:ప్రముఖ కమ్యూనిస్టు విప్లవ కారుడు, వైద్యుడు, రచయిత మేధావి , గెరిల్లా యుద్ధ తాంత్రికుడు చేగువేరా జయంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ లో అంబేద్కర్ చౌరస్తా దగ్గర జ్యోతిరావు పూలే జయంతి కమిటీ మాజీ చైర్మన్ సందెల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా బీసీ జిల్లా నాయకులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ చేగువేరా ఆనాటి లాటిన్ అమెరికా దేశంలో పర్యటించి అక్కడ పేద ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను చూసి చలించి వీటికి కారణం పెట్టుబడిదారీ వ్యవస్థ, వలసవాదం, సామ్రాజ్యవాదం మొదలైన వాటిని కారణాలుగా గుర్తించి నాటి నియంత పాలకుడైన పుల్ జెన్సీ యో బాటిస్తా పై జరిగిన గరిల్ల యుద్ధంలో విజయం సాధించి ఫెడరల్ క్యాస్ట్రో తో కలిసి క్యూబా ప్రజలను విముక్తి చేశాడు. 1959 భారతదేశాన్ని సందర్శించి గొప్ప ప్రజాస్వామ్య నాయకులను కలిశానని ఒక నివేదికను తయారుచేసి ఫెడ్రల్ కాస్ట్రో కి అందించాడు. ప్రపంచ దేశాల్లో శ్రామిక వర్గ నాయకుడుగా గుర్తించబడ్డారని ఆయన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఎంఐఫ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు బాబు, బాబు జగ్జీవన్ రాం జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్ , భారత్ బచావో సీనియర్ నాయకులు భీమోజు సదానందం, అన్నా డి సత్తి రెడ్డి, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజం, కాంగ్రెస్ నాయకులు తిప్పారపు భువన చంద్ర, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్ , డాక్టర్ తడికమళ్ళ శేఖర్, కళాకారులు రామ్ రాజేశ్వర్, రామ్ సారయ్య, మొలుగూరి కొమరయ్య, కందే తిరుపతి, ఏనూరి అశోక్ , దాట్ల ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం 15,జూన్,2024

## రాష్ట్ర న్యాయవాదుల వృత్తి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి




యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఐలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 15,16 తేదీలలో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో జరిగే రాష్ట్ర న్యాయవాదుల వృత్తి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని భువనగిరి బార్ హాల్లోపోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ బబ్బూరి హరినాథ్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి,పిపి గజ్జల రవీందర్ రెడ్డి,బార్ వైస్ ప్రెసిడెంట్ కలకుంట్ల జయ,బార్ జనరల్ సెక్రెటరీ కుక్కదువ కృష్ణ,ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లపల్లి కుమార్,సురకంటిజంగారెడ్డి,వైరేణుక,సురేష్,మల్లేష్, జంగయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన డాక్టర్లు



యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దేశవ్యాప్తంగా రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్లు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వారితో పాటు జనరల్ సర్జన్లు,సివిల్ సర్జన్లు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్ జనరల్ మెడిసిన్,జనరల్ సర్జన్ డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు.

## ప్రమాద కరంగా ఉన్న సెల్‌టవర్ ను తొలగించాలి

### ఇండ్ల మధ్యన ఉన్న సెల్ టవర్ తో అనేక ఇబ్బందులు



జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :14
స్థానిక గాంధీ బజార్ లో విశ్వేశ్వర బిల్డింగ్ పైన ఉన్న సెల్ టవర్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి .రేడియేషన్ వల్ల తీవ్రానారోగ్యం పాలవుతున్నారు.సెల్ రేడియేషన్ బ్లాస్ట్ వల్ల ఇండ్లలోని ఎలక్ట్రికల్ పరికరాలు పాడవుతున్నాయి .
సెల్ టవర్ కాలపరిమితి దాటిన మళ్ళీ 6 నెలల అగ్రిమెంట్ తో మళ్ళీ ప్రారంభించి నందున .ప్రజా ఆరోగ్యం దృష్టా వెంటనే సెల్ టవర్ ను తొలగించాలనీ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో గాజుల మురళీ కౌన్సిలర్, చింతల వాసు,గార్లపాటి శ్రీను, కండె వెంకటయ్య, ఆల్థాఫ్,ఖైసర్, మదన చారి , మహ్మద్ రఫీ యొద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మ సన్నిధిలో ఏపీ కార్పొరేటర్లు



జనసముద్రం న్యూస్, జూన్ 14,(పాపన్నపేట )
పాపన్నపేట మండల కేంద్రమైన ఏడుపాయల వన దుర్గమ్మ సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు నియోజకవర్గ సిటీ కార్పొరేటర్లు శుక్రవారం మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకున్నారు
ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాలు సుభిక్షంగా,సుఖశాంతులతో, పాడి పంటలతో ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గోవుల అక్రమ రవాణా అడ్డుకోవాలి, బిజెపి మోర్చా అధ్యక్షుడు సతీష్




జనసముద్రం న్యూస్, జూన్ 14, (పాపన్నపేట )
పాపన్నపేట మండల పోలీస్ స్టేషన్లో బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సతీష్ ఆదేశానుసారం మండల బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పోలీసులకు మెమోరడం సమర్పించారు బక్రీద్ పండగ సందర్భంగా హిందువుల ఆరాధ్య దైవమైన గోవులు వధించే అవకాశం ఉందని బీజేవైఎం కార్యకర్తలు సూచించారు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి గోవుల అక్రమ రవాణా చేయకుండా పాపన్నపేట ఎస్సైకి వినతి పత్రంఅందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మరియు బీజేవైఎం కార్యకర్తలు, తదితరులు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మండల సాధారణ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





చొప్పదండి(జనసముద్రం న్యూస్):
రామడుగు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.. మండలంలో వివిధ సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలపడం జరిగింది. వీరితో పాటు ఎంపీపీ, ఎంపీడివో, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



నల్లగొండ తిప్పర్తి (జూన్14)
జన సముద్రం న్యూస్:- నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన లోకాని మట్టయ్య కుమారుడు ,లోకాని అభివర్మ (19 సర) తమ వ్యవసాయ బావి దగ్గర విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది.వివరాల్లోకి వెళితే తమ వ్యవసాయ క్షేత్రం సమీపంలోని చెరువు లో మోటార్ పెట్టడానికి వెళ్లి విద్యుత్ షాక్ కి గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటన కు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇప్పటివరకు ముఖ్యమంత్రి "చంద్రబాబు నాయుడు" ప్రభుత్వం ఇచ్చిన టీచర్ల పోస్టులు:-2,32,179..





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్
జూన్ 14 జనసముద్రం న్యూస్
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వరియులు నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు వరకు 9 తూర్లు డీఎస్సీలు వదలడం జరిగినది
అవి ఎప్పుడు ఎప్పుడు ఇచ్చారు, ఆ DSC ల ధ్యంలోలో ఇచ్చిన పోస్ట్ ల సంఖ్య ఎంత అంటే
1)DSC1996 పోస్ట్ ల సంఖ్య 50,000o
2)DSC 1998 పోస్ట్ ల సంఖ్య 39,104
3)DSC 2000 పోస్ట్ ల సంఖ్య 25,746
4)DSC 2001 పోస్ట్ ల సంఖ్య 32,129
5)DSC 2002 పోస్ట్ ల సంఖ్య 35,805
6)DSC 2003 పోస్ట్ ల సంఖ్య 16,258
రాష్ట్ర విభజన తర్వాత
7)DSC 2014 పోస్ట్ ల సంఖ్య 9,061
8)DSC 2019 పోస్ట్ ల సంఖ్య 7,729
మొత్తం చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం ఇచ్చిన టీచర్ పోస్టులు 2,15,832
9) ప్రస్తుతం DSC 2024 లో ఇవ్వబోతున్న పోస్ట్ ల సంఖ్య 16,347
మొత్తం చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం ఇచ్చిన మొత్తం
టీచర్ పోస్ట్ ల సంఖ్య 2,32,179. ఇన్ని పోస్టులు వదిలారా అంటూ టీచర్లు. మరియు విశ్లేషకులు ఆనందముతో చెప్పుకొనుచున్నారు

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## జర్నలిస్టుల హక్కులు కాపాడాలి

**- అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**
**- యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల పక్షాణ పోరాటం చేస్తాం**
**- డి జే ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి**
**- తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్**





జనసముద్రం : జూన్ 14
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
జర్నలిస్టుల పక్షాణ డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ నిర్విరామంగా పోరాటం చేస్తుందని డిజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, వ్యవస్థాపక సభ్యులు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటపలుకుల వెంకట్ తెలిపారు.
డిజేఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటి అధ్వర్యంలో శుక్రవారం రోజు పాదయాత్ర చేసి మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు,ప్రైవేటు స్కూల్ లలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ మరియు జర్నలిస్టుల పై అక్రమ కేసుల పై రక్షణ కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాణ డిజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు.అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిజేఎఫ్ జర్నలిస్టుల పక్షాణ అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి,డిజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, మహర్షి మల్లయ్య,దార మధు,డిజెఎఫ్‌పెద్దపల్లిజిల్లా సభ్యులు మాతంగి శివరాజ్ ,మామిడిపల్లిశ్రీనివాస్, బొబ్బిలిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే పూర్తీ చేయాలి

### - బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలు వెంటనే పూర్తీ చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తర్వాత ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అట్టహాసంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేర పని పూర్తి చేసి దాదాపు పని నిలిచి పోయి మూడు నెలల సమయం గడిచి పోయిందని. ఈ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మేర మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని. బారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బందిగా మారి మరియు ప్రమాదాలు కూడా జరగుతున్నవని. ఉన్న రోడ్డులో మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడి క్రాస్ చేసేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారనీ. ఇలా చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారిపోయిందని. రానున్న వర్షాకాలంలో కూడా రహదారి బురదమయంగా మారి వాహనాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రస్తుతం పనులు నిలిపివేయడంతో పట్టణ ప్రజలు రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చెపట్టారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కావున వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ప్రయణానికి అనుకూలంగా మార్చగలరని అదేవిధంగా డివైడర్ల ప్రారంభంలో 300 మీటర్ల దూరం నుండి రోడ్డు మౌంటెడు రేడియం ఇండికేటర్లు, ప్లాస్టికన్ స్టిక్సు తరహా రోడ్డు డివైడరసీ ఏర్పాటు చేయించి ప్రమాదాలను నివరించగలరని, వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తీ చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, అనుమాండ్ల రాజశేఖర్, తాడురి శివకృష్ణ, వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్ గుండేటి శివ, స్వర్గం కళ్యాణ్, కొత్త అఖిల్, పొన్నాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన గిరిజన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి




జనసముద్రం న్యూస్.
పాచిపెంట మండలం. తేదీ :14 జూన్ 2024.
గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి వలన భూములు కోల్పోయినటువంటి గిరిజనులకు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. భూములు కోల్పోయిన గిరిజన రైతులకు పరిశీలన చేసి ఎటువంటి పరిహారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాచిపెంట మండలం, పాంచాలి పంచాయితీ పరిదిలోగల, సీతంపేట, జీలిగివలస గిరిజనులు 25 ఎకరాల వరకు తీవ్రంగా నష్టపోయారని వీరికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఒకసారి సీతంపేట గ్రామం పరిశీలన చేయాలని డుంబురు లచ్చయ్య,సింగారపు చిన్నయ్య, కొర్ర సోమయ్య రూడిజన్నీ లచ్చయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజనులతో పాటు వారికి మద్దతుగా సి.ఐ.టి.యు వారికి మద్దతుగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, గిరిజనులు పాల్గొన్నారు.

# విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..
9494184136


H.O. Mobile : 9494184136

JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications

www.janasamudram.com fb/janasamudram 9494184136